ప్రజాశక్తి
మంగళవారం 15 జూలై 2025
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

గ్లోబల్ ర్యాంకింగ్ దిశగా విశాఖ పోర్టు

ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో మంత్రి శర్బానంద సోనోవాల్

- కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్
- ఘనంగా బిమ్స్‌టెక్ పోర్ట్స్ కాన్‌క్లేవ్ ప్రారంభం
- రూ.320 కోట్లతో పలు ప్రాజెక్టులకు శ్రీకారం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ పోర్టు చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి, భద్రతా చర్యలతో త్వరలో గ్లోబల్ ర్యాంకింగ్ సాధించబోతోందని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అన్నారు. విశాఖలో రెండు రోజులపాటు తలపెట్టిన బిమ్స్‌టెక్ పోర్ట్స్ కాన్‌క్లేవ్‌కు తొలిరోజైన సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కాన్‌క్లేవ్‌ను ప్రారంభించారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.320 కోట్లతో పోర్టులో పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ పోర్టుకు ప్రజల సహకారం ఏళ్లతరబడి అందుతోందని, అందుకే ఇంతటి ప్రగతి సాధ్యపడిందని కొనియాడారు.

తన పర్యటనలో సోనోవాల్ రూ.33.49 కోట్లతో పోర్టు ఏరియాలో బి ర్యాంప్ నిర్మాణానికి, రూ.32.61 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌లో ఫింగర్ జెట్టి విఫ్ నిర్మాణానికి, రూ.20.87 కోట్లతో ఒఎస్‌టిటి వద్ద రెండో అదనపు బ్రీస్టింగ్ డాల్ఫిన్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. అలాగే రూ.15.90 కోట్లతో క్రూయిజ్ టర్మినల్ సమీపంలో పీపుల్ ప్రోమినేడ్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.8.31 కోట్లతో అంబేద్కర్ శతాబ్ది ఫ్లై ఓవర్ నుంచి ఎల్-17 కారిడార్ వరకు అదనపు ర్యాంప్ నిర్మించే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. పోర్టు ప్రాంతంలోని 15 ప్రదేశాల్లో ప్రజల కోసం శౌచాలయాల నిర్మాణానికి రూ.5.50 కోట్లతో శంకుస్థాపనలు చేశారు.

ప్రారంభించబడిన ప్రాజెక్టులివే..

రూ.42 కోట్లతో నూతన ఆయిల్ రిఫైనరీ బెర్త్-2ను మంత్రి సోనోవాల్ ప్రారంభించారు. రూ.27 కోట్లతో ఒఎస్‌టిటి బెర్తు వద్ద ఫైర్ ఫైటింగ్ సదుపాయాలు కల్పించారు. రూ.22.50 కోట్లతో ఆర్-10 ప్రాంతంలో కవర్డ్ స్టోరేజ్ షెడ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.19.69 కోట్లతో డబ్ల్యూక్యూ - 5 జంక్షన్ నుంచి వైఎస్ఆర్ జంక్షన్ వరకు రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.7.17 కోట్లతో కస్టమ్స్ బౌండరీ వాల్ విస్తరణ పనులను, రూ.15 కోట్లతో ఆర్ఎఫ్ఐడి గేట్ మేనేజిమెంట్ సిస్టమ్‌ను, రూ.1077 కోట్లతో నూతన పోర్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ (పిఒఎస్)ను, రూ.15.83 కోట్లతో వెసెల్ ట్రాఫిక్ మేనేజిమెంట్ సిస్టమ్ (విటిఎంఎస్)ను ప్రారంభించారు.

విశాఖ పోర్టు పనితీరుకు ప్రశంసలు

సోమవారం మధ్యాహ్నం విశాఖ పోర్టు క్రూయిజ్ టెర్మినల్ భవనం వద్ద మంత్రి సోనోవాల్ మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు మిగతా 2లో..

ఎయులోని ఎస్‌టి ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటున్న శంకరరావు

ఎస్‌టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పక పాటించాలి

ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి.శంకరరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అన్ని ప్రభుత్వ శాఖలు, విశ్వవిద్యాలయాలతో పాటు ప్రైవేటు సంస్థల్లో నియామకాలు నిర్వహించే సందర్భంగా ఎస్‌టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి.శంకరరావు పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం విశాఖకు ఆయన చేరుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఎస్‌టి ఉద్యోగుల సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. వర్సిటీలో ఎస్‌టి ఉద్యోగుల నియామకంలో రిజర్వేషన్ల అమలును, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉద్యోగుల రోస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నియామకాలలో ఎస్‌టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పక పాటించాలని తెలిపారు. తాను కూడా గతంలో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థినేనని అన్నారు. ఎస్‌టి విద్యార్థులు ఉన్నత స్థితిలోకి వెళ్లేందుకు ఎయులో చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

అనంతరం ఎయులో చదువుతున్న ఎస్‌టి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. చదువుకునే క్రమంలో ఎదుర్కొంటున్న సమస్యలను, వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ఉన్నత చదువులకు వచ్చే ఎస్‌టి విద్యార్థినుల శాతం మిగతా 2లో..

మాడుగులలో భారీ చోరీ

వార్త 8లో..

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సిపిఎం

వార్త 8లో..

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సమిష్టి కృషి

వార్త 4లో..

పైలా అవినాష్‌ను ఎక్కువ ధరకు దక్కించుకున్న రాయల్స్ ఆఫ్ రాయలసీమ యాజమాన్యం

ఆల్ రౌండర్స్‌కు డిమాండ్

విశాఖలో ఎపిఎల్ సీజన్-4 క్రీడాకారుల వేలం

వార్త మెయిన్‌లో..

కెజిహెచ్‌లో కిడ్నీ మార్పిడి విజయవంతం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో కిడ్నీ మార్పిడి అధునిక పద్ధతిలో విజయవంతమైంది. ఈ విషయాన్ని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి సోమవారం మీడియాకు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. 39 సంవత్సరాల పి.లక్ష్మి దీర్ఘకాలిక కిడ్నీ సమస్యతో కెజిహెచ్ నెఫ్రాలజీ విభాగంలో డయాలసిస్ చేయించుకుంటోంది. కిడ్నీ దానం చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో నెఫ్రాలజీ, యురాలజీ, ఎనస్తీషియా విభాగాలలో వివిధ పరీక్షలు నిర్వహించి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సను కెజిహెచ్‌లో విజయవంతంగా నిర్వహించారు. దాతకు ఆధునిక పద్ధతిలో లేప్రోస్కోపిక్ విధానంలో శస్త్ర చికిత్స నిర్వహించామని, దీంతో దాత తక్కువ సమయంలో కోలుకుని సోమవారం డిశ్చార్జి అయ్యారని సూపరింటెండెంట్ వాణి తెలిపారు. ఈ క్లిష్టమైన కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్లు కెజిహెచ్‌లో బాగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ చికిత్సలో పాల్గొన్న డాక్టర్లను, వివిధ విభాగాలకు చెందిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా దాత లక్ష్మిని అభినందించి సత్కరించారు. ఈ శస్త్ర చికిత్సలో కెజిహెచ్ నెఫ్రాలజీ మిగతా 2లో..

మధ్యవర్తిగా వెళ్లిన యువకునికి కత్తిపోట్లు

ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ మృతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇద్దరు యువకుల మధ్య గొడవ సమయంలో వారి మధ్య సయోధ్య కుదిర్చి గొడవను నివారించడం కోసం ప్రయత్నించి చెట్టి ఎల్లాజీ (21) హత్యకు గురైన సంఘటన నగరంలోని డాబా గార్డెన్స్ జాకీ షో రూమ్ వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. ఎల్లమ్మ తోటకు చెందిన చెట్టి ఎల్లాజీ తన స్నేహితుడైన పార్వతీపురానికి చెందిన అయ్యప్ప, మరి కొందరి యువకులతో కలిసి ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో మద్యం సేవించాడు. తదుపరి అక్కడ నుంచి ఇళ్లకు వెళ్లాలని నిర్ణయించుకొన్నాడు. ఎల్లాజీ ఎల్లమ్మ తోట వైపు, అయ్యప్ప కెప్టెన్ రామారావు జంక్షన్ వైపు వెళ్లారు. ఇది జరిగిన కొంత సేపటికి అయ్యప్ప ఫోన్ చేసి ఎల్లాజీని వెంటనే కెప్టెన్ రామారావు జంక్షన్ వద్దకు రావాలని చెప్పాడు. తనతో మరో వ్యక్తి గొడవ పడుతున్నాడని చెప్పడంతో ఎల్లాజీ అక్కడికి చేరుకున్నాడు. అయ్యప్ప, మరికొందరి యువకుల మధ్య ఘర్షణ జరుగుతుండగా ఎల్లాజీ జోక్యం చేసుకున్నాడు. గొడవ పడుతున్న ఇద్దరినీ సమాధానపరిచే ప్రయత్నం చేశాడు. ఇది అయ్యప్పకు ఆగ్రహాన్ని తెప్పించింది. తనతో గొడవ పడుతున్న వ్యక్తిని కొట్టకుండా విడిచిపెట్టి, తగువు తీరుస్తావా ? అని కోపగించుకున్నాడు. ఎల్లాజీ సమాధానం చెప్పకుండా అక్కడ నుంచి మోటార్ బైక్‌పై ఎల్లమ్మ తోట వెళ్లే ప్రయత్నం చేశాడు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న అయ్యప్ప మరో ఇద్దరితో కలిసి బైక్‌పై వచ్చి డాబా గార్డెన్స్ జాకీ షోరూం వద్ద ఎల్లాజీని అడ్డగించి ఆయనపై దాడి చేశాడు. అయ్యప్ప తన వెంట తెచ్చుకున్న చాకుతో ఎల్లాజీ వీపు భాగంలో బలంగా పొడిచాడు. అనంతరం అయ్యప్ప, ఆయనతో వచ్చిన యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన ఎల్లాజీ వెంటనే తన స్నేహితుడు గణేష్‌కు ఫోన్ చేశాడు. గణేష్ హుటాహుటిన జాకీ షోరూం వద్దకు చేరుకొని రక్తపు మడుగులో ప్రాణాలతో ఉన్న ఎల్లాజీని వెంటనే కెజిహెచ్‌కు తీసుకువెళ్లి చేర్పించాడు. కెజిహెచ్ నుంచి సమాచారం అందడంతో టూ టౌన్ ఎస్ఐ సతీష్ ముందుగా జాకీ షోరూం వద్దకు వెళ్లి పరిశీలించి, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

గ్లోబల్ ర్యాంకింగ్ దిశగా విశాఖ పోర్టు

విశిష్ట సామర్ధ్యంతో పనిచేస్తోందని కితాబిచ్చారు. పోర్టు అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు దేశంలోని మేజర్ పోర్టుల కంటే అగ్రస్థానంలో విశాఖ పోర్టును నిలబెట్టేందుకు తీసుకుంటున్న కృషిని ప్రశంసించారు. ఈ నెల 10 నుంచి వెసెల్ ట్రాఫిక్ మేనేజిమెంట్ సిస్టమ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఇది ఇండియన్ కోస్ట్ గార్డ్ నుంచి 15 సంవత్సరాల రాడార్ ఫీడ్‌తో పనిచేస్తుందన్నారు. ఎఐఎస్ రాడార్, సిసి టీవీ ద్వారా పోర్టు పరిమితుల్లో అన్ని నౌకా కదలికలూ పర్యవేక్షించబడతాయన్నారు. విశాఖపట్నం - చెన్నయ్ క్రూయిజ్ నౌకను రెగ్యులర్‌గా నడిపేందుకు కృషి చేస్తామన్నారు. అయితే నీరు ప్రశాంతంగా ఉంటేనే ఈ ప్రయాణం సాధ్యమన్నారు.

మెరైన్ డిపార్టుమెంట్ భవనం ప్రారంభం

ఎంవిపి.కాలనీ : మర్కంటైల్ మెరైన్ డిపార్టుమెంట్ నూతన కార్యాలయ భవనాన్ని మంత్రి శర్బానంద సోనోవాల్ కేంద్ర సహాయ మంత్రి శాంతన ఠాకూర్‌తో కలిసి బీచ్ రోడ్డులోని హార్బర్ పార్క్ సమీపంలో ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కెప్టెన్ పార్థసారథి మాట్లాడుతూ గతంలో ఉండే చిన్న భవనంలో మెరైన్ సర్వేలు మాత్రమే నిర్వహించే వారిమని, తాజా భవనం నేడు నాలుగు అంతస్తుల్లో అందుబాటులోకి రావడంతో రానున్న రోజుల్లో మెరైన్ విభాగంలో మంచి ఫలితాలు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్‌టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పక పాటించాలి

పెరిగిందని అన్నారు. ఇది శుభ పరిణామమని తెలిపారు. అంబేద్కర్ చెప్పినట్లు విద్యను ఒక ఆయుధంగా ఉపయోగించుకోవాలని, అందులో భాగంగానే ఇప్పుడు పెరిగిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎయు రిజిస్ట్రార్ ధనుంజయరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎల్.మంజుల, నోడల్ ఆఫీసర్ జె.అప్పారావు, ఎయు ఉద్యోగుల లైజన్ అధికారి కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జిసిసిని పటిష్టపరిచే దిశగా సిఫార్సులు

విశాఖలోని జిసిసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన డివిజి.శంకరరావు పలు సూచనలు చేశారు. తొలుత గిరిజన సంక్షేమం కోసం జిసిసి చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిఎం (అడ్మిన్) జి.సంధ్యారాణి వివరించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ జిసిసి ద్వారా చేపడుతున్న నూతన ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో ఉత్పత్తులు నిల్వ ఉంచేందుకు కోల్డ్ స్టోరేజీలు, గొడౌన్ల నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ ఎంవివిఎస్.ఉమాదేవి, జిఎం ఫైనాన్స్ నిర్మలమ్మ, జిఎం మార్కెటింగ్ త్రినాధరావు, డిజిఎం (డిఆర్ఎస్) సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కెజిహెచ్‌లో కిడ్నీ మార్పిడి విజయవంతం

ఇంచార్జి విభాగాధిపతి డాక్టర్ డి.రాధాకృష్ణన్, డాక్టర్ రత్నప్రభ, డాక్టర్ సింధూర్, డాక్టర్ నాగబాబు, డాక్టర్ నిషాకుమారి, డాక్టర్ జయశ్రీలక్ష్మి, డాక్టర్ దివ్య, డాక్టర్ సంతోష్, యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ దిలీప్, డాక్టర్ ఫాతిమా, డాక్టర్ వెంకటకృష్ణ, ఎనస్తీషియా విభాగాధిపతి డాక్టర్ వి.రవి, డాక్టర్ కె.శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బి.సూర్య ప్రకాష్, అలాగే నర్సింగ్ సిబ్బంది భారతి, రాజేశ్వరి, కృప, పండయ్య పాల్గొన్నారు.

మధ్యవర్తిగా వెళ్లిన యువకునికి కత్తిపోట్లు

అక్కడి నుంచి కెజిహెచ్‌కు వెళ్లి ఎల్లాజీ నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. ఎల్లాజీ చావు బతుకుల్లో ఉంటూ మాట్లాడుతూ తనను అయ్యప్ప చాకుతో పొడిచి గాయపరిచాడని చెప్పాడు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఎల్లాజీ మరణించాడు. ఈ మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనకు బాధ్యులైన అయ్యప్ప, మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు.

జిమ్నాస్టిక్స్ శిక్షణా కేంద్రాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పాండురంగాపురం ఇండోర్ స్టేడియంలోని జిమ్నాస్టిక్స్ స్పెషల్ బెడ్ శిక్షణా కేంద్రాన్ని మల్టీ స్పోర్ట్ కాంప్లెక్స్‌గా మార్చాలనే ప్రతిపాదనకు విరమించుకోవాలని వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కె.రమాప్రభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విశాఖపట్నంలో రెండు దశాబ్దాలుగా పిల్లల శారీరక అభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచిన జిమ్నాస్టిక్స్ సెంటర్‌ను కొనసాగించాలన్న తలిదండ్రుల డిమాండ్‌ను వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ పూర్తిగా సమర్థిస్తోందని పేర్కొన్నారు. ఈ జిమ్నాస్టిక్స్ సెంటర్ అనేక మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి అథ్లెట్లను తయారు చేసిందన్నారు. ఇటువంటి ప్రత్యేక ఆట కోసం వున్న కేంద్రాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా మార్చడం ద్వారా దానికి అవసరమైన స్థలం ప్రాధాన్యత కుంటుపడుతుందన్నారు. నగరంలోని ప్రభుత్వ స్థలాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు కట్టి వాటిని ప్రభుత్వమే నిర్వహించి ఉచితంగా అన్ని రకాల ఆటలకు శిక్షణ ఇవ్వడం ద్వారా వేలాదిమంది క్రీడాకారులు తయారవుతారని తెలిపారు.

ముగ్గురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా వెస్ట్ సబ్ డివిజన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.శ్రీనివాసరావును విశాఖపట్నం రేంజ్‌కి సరెండర్ చేయగా అతని స్థానంలో సిఎంఎస్ సోషల్ మీడియా సెల్‌లో విధులు నిర్వహిస్తున్న కోట సురేష్‌ను నియమించారు. అదేవిధంగా విఆర్ - 1లో విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ఉమాకాంత్‌ను సిఎంఎస్ సోషల్ మీడియా సెల్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సమస్యలపై ధర్నాలు, నిరసనలు

విశాఖ కలెక్టరేట్, జివిఎంసి పిజిఆర్ఎస్‌ల్లో వినతులు

తమ సమస్యలను పరిష్కరించాలంటూ విశాఖ కలెక్టరేట్, జివిఎంసి గాంధీ విగ్రహం ప్రాంతాల్లో పలు సంఘాల ఆధ్వర్యాన సోమవారం వేర్వేరుగా ధర్నాలు, నిరసనలు జరిగాయి. గత, ప్రస్తుత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని బాధితులంతా ఆవేదన వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్‌ల్లో వినతులు సమర్పించారు.

ధర్నా చేస్తున్న జివిఎంసి ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ జిఒ 36 ప్రకారం రూ.21 వేలు, రూ.24,500 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకత్వంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ధరల ప్రకారం ఒక కుటుంబం బతకడానికి కనీసం రూ.26 వేలు ఖర్చవుతోందని, రూ.13 వేలతో పట్టణాల్లో ఎలా కుటుంబాలు నడుస్తాయని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులు, యుజిడి కార్మికులకు చెల్లిస్తున్న ప్రకారం జిఒ 36 ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు రూ.21 వేలు, సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ.24,500 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి షరతులూ లేకుండా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలూ అమలు చేయాలన్నారు. ఇతర సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆనందకుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు సిహెచ్.కనకరాజు, ఉపాధ్యక్షులు మహేష్, గండి రమణ, కోశాధికారి కె.వెంకటరావు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నూకరాజు, ఉరికూటి రాజు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని..

అనందపురం మండలం దబ్బందలో ఉన్న టిడ్కో ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడ్కో దబ్బంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, జిల్లా సహాయ కార్యదర్శులు కె.సత్య నారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.మన్మధరావు, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పి.భాను ప్రదీప్, కార్యదర్శి ఎన్.గోవింద్ పాల్గొన్నారు.

బర్మా కాలనీ స్థలం కబ్జా కాకుండా చూడరూ..

కప్పరాడ బర్మా కాలనీలో మిగిలి ఉన్న స్థలం భూ కబ్జాదారుల వశమవుతోందని, ఈ దురాక్రమణను అడ్డుకోవాలని బర్మా కాందిశీకుల పునరావాస సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.నారాయణరావు, ప్రధాన కార్యదర్శి ఎంకె.కిషోర్ కోరారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ కొంతసేపు ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

మద్యం షాపును తొలగించండి

జివిఎంసి 56వ వార్డు రామ్మూర్తి పంతులుపేట ఏరియాలో ఈ నెల 10న రాత్రి సమయంలో శ్రీ పైడిమాంబ గుడి దగ్గరలోని స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన మద్యం షాపును అక్కడ నుంచి తొలగించాలని శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బొడ్డేటి చిన్నా, కార్యదర్శి బి.నరసింగరావు కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట మహిళలతో కలిసి నిరసన తెలిపారు.

శ్రీహరిపురం జివిఎంసి ఆసుపత్రిని ప్రభుత్వమే నడపాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శ్రీహరిపురంలోని జివిఎంసి ఫస్ట్ రిఫరల్ యూనిట్ (ఎఫ్ఆర్‌యు) ఆసుపత్రిని ప్రభుత్వమే నడపాలని, ప్రైవేటు ప్రతిపాదనలు విరమించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట, అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు, జివిఎంసి కమిషనర్‌కు పార్టీ తరపున వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు టిడిపి, జనసేన, బిజెపి కూటమి నేతలు, ఎమ్మెల్యే గణబాబు హామీ ఇచ్చిన ప్రకారం ఈ ఆసుపత్రిని అధునాతన సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్నారు. 24 గంటలూ సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటుకు ఇచ్చి సామాన్య ప్రజలకు వైద్యాన్ని దూరం చేయవద్దన్నారు. ఈ 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలని, ఆపరేషన్లను ఈ ఆసుపత్రిలోనే నిర్వహించాలని కోరారు. అధునాతన ల్యాబ్ సదుపాయాలు కల్పించి, పూర్తి స్థాయిలో మందులు, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. సిబ్బంది జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మల్కాపురం జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, ఎ.సత్యారావు, ఎస్ఎస్.అప్పారావు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు, తదితరులు

IN THE COURT OF HON'BLE MACT-CUM-DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR
O.P. No. 240 of 2025

Between:
Mohammad Mahabub B1 & another ...Petitioners
AND
Thangula Sundora Rao & others ...Respondents

NOTICE

To
(R3) Sankara Rao Midatana, S/o. Simhadrl, Aged: 41 years, Occ: Driver, R/o. Block 8, SF1, Vambay Colony, Gajuwaka, Visakapatnam, A.P1.

Please take notice that the above named petitioners have filed the above OP case against you & others for grant of compensation U/s. 166 of MV Act due to death of Mohd. Khasim Saheb who died in the road accident. That the above case posted on 26-08-2025 at about 10:30 A.M for your appearance. If you fail to appear before the Hon'ble Court on above said date and time, the case will be decided in your albsence as per Law.

//BY ORDER OF THE COURT//
B. SOMAIAH B.MAHESH
Advocates
Office at 4-9-530, Raja Rajeswari colony, Hayathnagar, R.R.District.

IN THE HONOURABLE COURT OF THE X TH ADDL. DISTRICT JUDGE AT ANAKAPALLI
A.S.NO. 6/2024

Between:
Polavarapu Ramulamma
@ Pydamma (Died) and others ... Appellants/plaintiffs
And:
Polavarapu Chandrarao (Died)
And others ...Respondents

NOTICE

To,
Vadlapudi Ramadevi,
D/o late Sarveswararao,
R/at Door No.55-8- 33/22,
K.R.M Colony, Resapuvanipalem,
Seethammadhara,
Visakhapatnam District
2)Jampa Varalakshmi,
D/oSarveswararao,
age 36 years,-rest-do

Please take notice that the above numbered Appeal. filed by the Appelents/ Dependents against you and another under Section **96 AND ORDER 41 RULE 1** seeking relief of setting-a-side the decree and judgment of the principal senior civil judge court, Anakaplli passed on 22-1-2024 and the matter is stands posted to **01-08-2025** for your appearance. Therefore you are requested to appear either in person or through an Advocate at **10.30 A.M.** before this Honourable Court, failing which you will be set exparte, matter will be decided in your absence.

Smt. G.V.RAJESWARI
Advocate
Deepanjali nagar, NTPC,
Parawada, Anakapalli.
Ph.No.9493179164.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.P. 52/2023

Between:
Annam Kondamma ...Petitioner
And:
Pyla Bharathi & another ...Respondents

NOTICE

To,
R-1: Pyla Bharathi,
W/o. Srinivasa Rao,
aged about 45 years,
Flat No.FF 102,
Aruna Emerald Apartments,
D.No.38-39-57/1,
Bapuji Nagar, 104 Area,
Back side of Lakshmi Narasimha Theatre, Visakhapatnam.
R-2: Jadda Venkata Ramana,
S/o. late Someswara Rao,
aged about 56 years,
Flat No.FF 102,
Aruna Emerald Apartments,
D.No.39-56-2/4, Bapuji Nagar,
Kapparada, Visakhapatnam.

Please take notice that the above I.P. filed against you and the above case stands posted to **31-07-2025** for your appearance. You are hereby summoned to appear either in person or through an Advocate in the above mentioned Hon'ble Court at **10:30 A.M.**, on **31-07-2025** failing which the matter will be heard and decided in your absence.

(By Order of the Hon'ble Court)
V. SATYANARAYANA SASTRY
Advocate
Visakhapatnam,
Cell: 9849170535.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHPATNAM
E.P.53/2025 in O.S.873/2014

Between:
Gampala Chandra Rao (died) &
3 others ...D.Hrs/Plaintiffs
And:
Katta Krishna Rao & another ...J.Drs/Defendants

NOTICE

To
J.Dr-1: Sri Katta Krishna Rao,
S/o. Appalaswamy,
Working as Junior Officer,
Emp. No.106038,
Utilities Department,
Visakhapatnam Steel Plant,
Visakhapatnam.
R/at D.No. 28-42-6/1,
Near E-seva, Kanithi, Vadlapudi RHC, Visakhapatnam.
J.Dr-2: Smt. Katta Damayanthi,
W/o. Krishna Rao,
R/at D.No. 28-42-6/1, Near E-seva,
Kanithi, Vadlapudi RHC,
Visakhapatnam.

Please take notice that the above EP, which is filed by the D.Hr/Plaintiff against you under Order 21 Rule 46 of CPC for attachment of the Voluntary Retirement benefits of the 1st J.Dr payable by the garnishee and the matter stands posted to **01-08-2025** for your notice. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10.30 A.M.,** on **01-08-2025**, failing which the matter will be decided exparte in your absence.

(By order of the Hon'ble Court)
P. RAMJI
M (P) HEMALATHA,
Advocates
Visakhapatnam.
Cell: 9848163349

ఏకరీతిన వార్డుల అభివృద్ధి

- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

శంకుస్థాపన చేస్తున్న మేయర్ పీలా, పక్కనే ఎమ్మెల్యే పల్లా

ప్రజాశక్తి-ఉక్కునగరం : జివిఎంసి పరిధిలోని అన్నివార్డులను అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక జోన్ 79 వ వార్డు పరిధిలోని ప్రశాంతినగర్, అగనపూడి, గొల్లలపాలెం శ్మశానవాటిక, వేపగుంట, కెఎస్ఎన్.నగర్ తదితర ప్రాంతాలలో రూ. 2.90 కోట్ల జివిఎంసి నిధులతో చేపట్టే సిసి కాలువలు, రోడ్లు, బిటి రోడ్ల నిర్మాణాలకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్లు బొండా జగన్నాథం, ఇల్లపు వరలక్ష్మి, ఆరవ జోనల్ కమిషనర్ బిఆర్ఎస్. శేషాద్రి, జీవీఎంసీ ఎస్ఇ ఎంఆర్ఎస్. అప్పారావు, ఎఇఇ కేదార్‌నాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జివిఎంసి 87వ వార్డు వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీ కణితి యాద వీధిలో ఓపెన్ షెడ్ నిర్మాణానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, రాజన్ రాజు, జాన్‌రమేష్, చొప్ప నూకరాజు కడుపుట్ల శ్రీను, బొడ్డా ప్రకాష్, దేవర తాతారావు, గొలగాని శ్రీను, లక్ష్మణ్, అప్పలకొండ, బొట్టా రవి, ఈశ్వరపు అప్పలరాజు పాల్గొన్నారు.

ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 42వ వార్డు చాకలిపేట, ఎర్రగెడ్డ, కోళ్ల ఫాం బ్రిడ్జి, దొండపర్తి తదితర ప్రాంతాల్లో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పర్యటించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చాకలిగడ్డ ప్రాంతంలో వర్షపు నీరు అధికంగా చేరుకోవడంతో ఉత్పన్నమయ్యే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చాకలి గెడ్డ ప్రాంతంలో రక్షణగోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

వర్షపునీటి ముంపుతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలపై ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని, అధికారులను అప్రమత్తం చేసి సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీనిచ్చారు.కార్యక్రమంలో ఐదో జోన్ కమిషనర్ రాము, కార్పొరేటర్ లీలావతి శ్రీనివాస్, నాయకులు జగదీష్, నాగమణి, రమణ, గోవింద్‌సింగ్, మౌళి, కాళీప్రసాద్, శ్రీదేవి, కృష్ణ, రాజు, అలేఖ్య, జివిఎంసి, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ముంపు నివారణకు చర్యలు

ప్రజాశక్తి- ములగాడ: ఇటీవల వర్షాలకు ముంపుబారిన పడిన పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మరిడిమాంబ ఆలయం రహదారిలోనూ, మరిడిమాంబ కల్యాణ మండపం వద్ద వీధులను ఐదో జోనల్ కమిషనర్ రాము సోమవారం పర్యటించారు. ముంపునకు కారణాలను పరిశీలించడంతోపాటు సమస్యపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మరిఇమాంబ్ కల్యాణమండపం వద్ద కాలువపై బ్రిడ్జికి ఏర్పాటు చేసిన గేట్లు వల్ల వర్షాలు కురిసే సమయంలో పైనుంచి వర్షపునీరుతోపాటు ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పెద్ద ఎత్తున రావడంతో అవి గేటు వద్ద అడ్డుకుపోయి ముంపు సమస్య ఉత్పన్నమౌతోందని స్థానికులు జెడ్‌సికి వివరించారు. దీనిపై జెడ్‌సి స్పందిస్తూ, బ్రిడ్జి వద్ద గేట్లు ఎత్తివేతకు హెచ్‌పిసిఎల్ యాజమాన్యంతో మాట్లాడతానన్నారు.

ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని పారిశుధ్యం, ఇతరత్రా సమస్యలను స్థానిక శానిటేషన్, జివిఎంసి సిబ్బంది ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి సోమేశ్, కాకి పోలిరెడ్డి, సరస్వతి శ్రీలక్ష్మి, నీలాపు జోజి, శంకర్, గ్రామ కమిటీ సెక్రటరీ ఉరుకూటి బాబూరావు పాల్గొన్నారు.

'బాబు మోసాలను ప్రజలకు వివరిద్దాం'

ప్రజాశక్తి - ఆరిలోవ : సిఎం చంద్రబాబు మోసాలపై ప్రజల్లో చైతన్యం తెద్దామని వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు పిలుపునిచ్చారు. సోమవారం 10వ వార్డులో వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, ప్రజలనుమోసం చేసి ఎలా గద్దెనెక్కారన్న విషయాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. చంద్రబాబు చేసే మోసాలపై వైసిపి శ్రేణులు ప్రజలను చైతన్యపరుస్తుండడంతో చూసి ఓర్వలేక కృష్ణా జెడ్‌పి చైర్‌పర్సన్ పై దాడికి ఎగబడ్డారని మండిపడ్డారు. నాడు పవన్‌కల్యాణ్ చెప్పిన మాటలన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు.

అప్పారావును సత్కరిస్తున్న వైసిపి నేతలు

శ్రీకాళహస్తిలో హత్య, డోర్‌డెలివరీ వ్యవహారం, . మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న హింసకాండ. వీటన్నింటిపై ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు, వైదా నారాయణరావు, కన్నబాబు, పతివాడ వెంకటలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు వినతి

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి- కొమ్మాది : జివిఎంసి ఐదోవార్డులో వీధిదీపాలు,తాగునీరు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక కార్పొరేటర్ మొల్లి హేమలత నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్‌లకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. వార్డు పరిధిలో కొత్తగా ఏర్పడిన జెఎన్ఎన్‌యుఆర్ఎం, పిపి1,2, ఎన్‌టిఆర్ హుదూద్ కాలనీలలో వీధులతోపాటు జంక్షన్లలో వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అయ్యప్పనగర్ అమృత తాగునీటి ప్రాజెక్టులో భాగంగా కార్పెంటర్స్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, వివేకానంద కాలనీలలో పైపులైన్లు వేయాలని, ఇతర ప్రాంతాల్లో మరో 15బోర్లు ఏర్పాటు చేయాలని మారికవలస నుండి ఓజోన్ వ్యాలీ కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, స్వతంత్ర నగర్, బొట్టవానిపాలెం, వికలాంగుల కాలనీల్లో పాడైన రోడ్లు, డ్రైనేజీలు బాగుచేయాలని కోరారు. టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఉన్నారు.

ఆర్‌పిలకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి -సీతమ్మధార : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జివిఎంసి 41, 42 వార్డుల్లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్‌కు విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ నగర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్‌పిల ద్వారా పొదుపు సంఘాల అందించే పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సర్వేలు వేగవంతం చేసేందుకు ఆర్‌పిలకు ట్యాబ్‌లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో శివ ప్రసాద్‌రెడ్డి , 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, నాయకులు ముమ్మిన నాగమణి, అక్కిరెడ్డి జగదీశ్, అంథోని శేఖర్, మధుబాబు, వంక సంజీవరావు ఎపిడి పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కోరారు. సోమవారం షాదీఖానా కల్యాణ మండపంలో మెప్మా ఆర్‌పిలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, కార్పొరేటర్లు కంపా హనోక్, ఉషశ్రీ, ఆళ్ల లీలావతి, నాయకులు శ్యామలదీపిక, సురేష్‌బాబు, కోయిలాడ.వెంకటేష్ పాల్గొన్నారు.

కొమ్మాది : డ్వాక్రా సంఘాల రిసోర్స్‌పర్సన్స్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను సోమవారం కార్పొరేటర్ మొల్లి హేమలత అందజేశారు .కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, పాపారావు, ఈగల రవి, గురయ్య రెడ్డి పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి- ఆనందపురం : టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మండలంలోని చందక గ్రామంలో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. క్షయవ్యాధిని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన శిబిరంలో వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం చేసే వారు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామీణ ప్రాంతాల్లో ఇటుక బట్టీలలో పనిచేసే కూలీలు, మురికివాడ నివాసితులు, గడచిన ఐదేళ్లలో క్షయవ్యాధి బారిన పడి కోలుకున్న రోగుల కుటుంబసభ్యులకు టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి 50మంది రాగా, వారిలో 35మందికి కెళ్ల నమూనాలను సేకరించి, ఆనందపురం పిహెచ్‌సికి పరీక్షలకు పంపారు. కార్యక్రమంలో డాక్టర్ భాను, టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి. వీరబ్రహ్మం, పావని, మంగవేణి, ఎంఫియో జి. శ్యామలారావు, కృష్ణ పాల్గొన్నారు.

గంటాను కలిసిన పిఎసిఎస్ చైర్మన్

ప్రజాశక్తి భీమునిపట్నం : మండలంలోని మజ్జివలస పిఎసిఎస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన జి.ఎల్లయ్య, సోమవారం విశాఖ నగరంలో ఎంవిపి కాలనీలోని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గంటాను కలిసిన వారిలో ఎల్లయ్యతో పాటు పర్సన్‌లు కె.రమణ, కె సత్యనారాయణ ఉన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, మాజీ జెడ్‌పిటిసి ఎస్ అప్పారావు, పార్టీ నాయకులు నరసింహ మూర్తి రాజు, బుద్దరాజు సత్యనారాయణరాజు, గాడు తాతి నాయుడు, చెల్లూరి నాని, జివి నారాయణ పాల్గొన్నారు

ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'లో భాగంగా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని సేకరించి, జివిఎంసి పారిశుధ్య యంత్రాంగానికి అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో జివిఎంసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని వేములవలస జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డుప్రమాదంలో జివిఎంసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి సత్యాల వెంకట కిషోర్‌కుమార్ (25) దుర్మరణం పాలయ్యాడు. వివరాలివి. మండలంలోని దుక్కవాని పాలేనికి చెందిన వెంకట కిషోర్‌కుమార్ ప్రతిరోజూ వేకువజామున తన ఆటోలో మారికవలస వేస్ట్ సీవరేజ్ ప్లాంట్‌కు మంచినీరు సరఫరా చేస్తుంటాడు. ఎప్పటిలాగా సోమవారం ఆటోలో నీటి సరఫరాకు వెళుతుండగా, వేములవలస శ్మశానవాటిక ఎదురుగా సిల్వర్ కంపెనీ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆటో ముందుభాగం నుజ్జునుజ్జవ్వగా, కిషోర్ గాయపడ్డాడు. తీవ్రగాయాలైన కిషోర్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృత్యువాత పడ్డాడు.

వెంకట కిషోర్‌కుమార్ (ఫైల్)

సమాచారం తెలుసుకున్న ఆనందపురం సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో సంఘటనాస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ప్రమాదానికి కారణాలు తెలియరాలేదన్నారు. అందుబాటులో ఉన్న సిసి టివి ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తామన్నారు.

మృతుడు కిషోర్ జివిఎంసి వాటర్ సప్లై విభాగంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం ఆటో నడుపుతున్నాడు. కిషోర్‌కు ఇటీవలే విజయవాడకు చెందిన పావనితో వివాహం జరిగింది. అతనికి తండ్రి శివ, తల్లి అప్పలకొండ, అక్క అప్పలనరసమ్మ ఉన్నారు. కిషోర్ మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మండలంలో చెట్టుపల్లి గ్రామానికి చెందిన కలిమి శ్రీను బైక్‌పై సోమవారం తెల్లవారుజామున శివాలయం నుండి వస్తుండగా టిప్పర్ ఢీకొని మృతి చెందాడు స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం శ్రీను గుడికి వెళ్లి తిరిగి వస్తున్నాడని ఆ సమయంలో రోలుగుంట వైపు వెళుతున్న అప్పర్ అతన్ని ఢీ కొందని, డ్రైవర్ పరారయ్యాడని ఘటనా స్థలంలోనే శ్రీను మృతి చెందాడన్నారు. . ఈ ఘటనపై టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

పోలీసులకు జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి భీమునిపట్నం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు, మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జన సేన నియోజకవర్గ ఇంచార్జి పంచకర్ల నాగసందీప్, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్త లతో కలిసి సోమ వారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అనంతరం పోలీస్‌స్టేషన్ బయట విలేకరుల మాట్లాడుతూ, మార్ఫింగ్ వీడియోలు, ఫోటోలు చేసేవారు కేన్సర్ కంటే హానికరమని, వారిని సమాజం నుంచి బహిష్కరించా లన్నారు. కార్యక్రమంలో సందీప్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచినీటి బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి- వేపగుంట :.జివిఎంసి 52వ వార్డులో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చొరవతో వార్డులో రూ.కోటి వ్యయంతో మంచినీటి బోర్లు మంజూరుకాగా, సోమవారం గౌరీనగర్ రిక్షా కాలనీలో మూడు బోర్లు ఏర్పాటును శ్రీధర్ ప్రారంభించారు. ఇంకా లలితా డిలైట్ పార్క్, వనితా వాకింగ్ ట్రాక్, నవ్యాంధ్ర స్కూల్ వాకింగ్ ట్రాక్ , గౌతమబుద్ధ ధ్యానవనం, కరాస పార్క్, కరాస హిందూ,ముస్లిం, క్రైస్తవ శ్మశానవాటికలు, శాంతీనగర్ పార్క్ మొదలుకుని 12 పార్కులలో బోర్‌వెల్స్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నీటిసరఫరా విభాగం ఎఇఇ సుమన్, సన్యాసప్పారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రతిభకు నగదు ప్రోత్సాహకాలు

నగదు బహుమతులు అందుకున్న విద్యార్థులు వీరే

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గడిచిన విద్యా సంవత్సరంలో టెన్త్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు సోమవారం పాఠశాలలో నగదు బహుమతులు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ఐఆర్ఎస్ అధికారి విఎం మహీధర్ ఆర్థిక సాయంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ 5 వేలు, రూ 3 వేలు, రూ 2 వేలు చొప్పున అందజేశారు. వీటిని మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పొన్నగంటి రమణ, స్థానికులు పిఆర్‌పి వర్మ, ఆర్ బసవకృష్ణమూర్తి, కనకల సన్యాసి నాయుడు, ఎల్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్న వారిలో సత్య అలేఖ్య, జి అజయ్, షణ్ముఖ రెడ్డితోపాటు ఎం రమ్య, కె మీనాక్షి, పి సంజన,ఎస్ కౌశిక్, పి పావని, పి లావణ్య ఉన్నారు.

ముగిసిన బిఎల్ఒల శిక్షణ

ప్రజాశక్తి- వేపగుంట : రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణనిస్తున్నారు. ఇందులో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పెందుర్తి నియోజవర్గ పరిధిలోని 299మంది బిఎల్ఒలకు ఈనెల 7 నుంచి 14వరకు బ్యాచ్‌కు 50మంది చొప్పున ఆరు బ్యాచ్‌లుగా ఇచ్చిన శిక్షణ సోమవారంతో ముగిసింది. కేంద్ర ఎన్నికల సంఘం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీఅండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ఆదేశాలతో పెందుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో జరిగిన శిక్షణలోఎఇఆర్‌ఒ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పైసా వాలా చిత్రం పాట రిలీజ్

పాటను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

ప్రజాశక్తి - ములగాడ: నవీన్ తేజస్ రచన, దర్శకత్వంలో చిత్రీకరణ జరుపుకుంటున్న 'పైసా వాలా' సినిమాలోని పాటను గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సోమవారం గాజువాకలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పైసా వాలా చలనచిత్రం టీం పైడిరాజు నూనెల, పివిఎస్ఎన్.రాజు, ఇంకోటి వెంకటేశ్వరరావు (నాని), ఇవిఆర్, నీమేష్ అఖిల్ జగదీష్, హీరోయిన్లు అనూష, సృజన, సంజు బేబీ, జ్యోతికుమారి, మంగ, వరలక్ష్మి, బ్లెస్సి పాల్గొన్నారు

ట్రిపుల్ ఐటికి చంద్రంపాలెం విద్యార్థి

అల్లంపల్లి జశ్వంత్

ప్రజాశక్తి -మధురవాడ: చంద్రంపాలెం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అల్లంపల్లి జశ్వంత్ ట్రిపుల్ ఐటిలో ప్రవేశానికి అర్హత సాధించారని పాఠశాల హెచ్ఎం ఎం.వెంకటరావు తెలిపారు. గతేడాది పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా రెండో విడత ట్రిపుల్ ఐటి సీట్ల కేటాయింపులో జశ్వంత్‌కు అవకాశం దక్కిందన్నారు. ఒంగోలు ట్రిపుల్ఐటికి ఎంపికైన జశ్వంత్‌ను హెచ్ఎం వెంకటరావుతోపాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.కాగా మధురవాడలో నిరుపేద కుటుంబానికి చెందిన జశ్వంత్‌కు ట్రిపుల్ ఐటిలో సీటు రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ విమల విద్యాలయాన్ని పునఃప్రారంభించాలని

16న కార్పొరేటర్ గంగారావు నిరసన దీక్ష

● ఉక్కు యాజమాన్యం, కూటమి నేతల చర్యలను నిరసిస్తూ ఆందోళన

ప్రజాశక్తి- ఉక్కునగరం : విశాఖ విమల విద్యాలయాన్ని వెంటనే పున:ప్రారంభించాలనే డిమాండ్‌తో ఈనెల 16న స్టీల్‌ప్లాంట్, టౌన్‌షిప్ సెక్టార్ 6లోని పాఠశాల వద్ద 78వ వార్డు కార్పొరేటర్, జివిఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బి.గంగారావు నిరసన దీక్ష చేపట్టనున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచినా పాఠశాల తెరుచుకోక పోవడంతో దాదాపు 1600మంది విద్యార్థుల చదువులు అగమ్యగోచరంగా మారిన నేపథ్యంలో, పాఠశాల పున: ప్రారంభానికి అడ్డంకిగా ఉన్న కూటమి నేతల చర్యలను నిరసిస్తూ ఆందోళన చేపట్టనున్నట్లు వెల్లడించారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పరిధిలోని విశాఖ విమల విద్యాలయాన్ని డైసిస్ అనే సంస్థ నిర్వహిస్తోంది. అయితే పాఠశాల రెన్యువల్ కొనసాగింపునకు డిఇఒకు లెటర్ సమర్పించాల్సిన నేపథ్యంలో దాన్ని తెలుగుదేశం, బిజెపి నేతలు కావాలనే ఆటంకాలు కల్పిస్తూ, పాఠశాల మూసివేతకు కారణమయ్యారనే విమర్శలున్నాయి. ఫలితంగా నెలరోజులు గడిచినా పాఠశాల నేటికీ తెరుచుకోలేదు. ఈ నేపథ్యంలో గతనెల 23న సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సమక్షంలో స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం, డైసిస్ సంస్థ, టీచర్స్ మధ్య రాతపూర్వకంగా కుదిరిన ఒప్పందం మేరకు స్టీల్‌యాజమాన్యం లేఖ ఇవ్వాల్సి ఉంది. అయితే కూటమి నేతల జోక్యంతో లెటర్ ఇవ్వకుండా యాజమాన్యం తాత్సారం చేయడంతో ఉక్కు ఉద్యోగులు, కార్మికులు, నిర్వాసిత కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువులు నెలరోజులుగా గాల్లోనే ఉన్నాయి. పాఠశాల ప్రారంభానికి వివిధ రూపాల్లో ఆందోళనలు, విజ్ఞాపనలు చేస్తున్న ఉక్కు యాజమాన్యం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఈనెల 16న పాఠశాల వద్ద కార్పొరేటర్ డాక్టర్ గంగారావు నిరసన దీక్ష చేపట్టనున్నారు. ఇప్పటికైనా కూటమి నేతలు, అధికారులు, ఉక్కు యాజమాన్యం స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేత మూర్తి, తదితరులు

ప్రజాశక్తి- భీమునిపట్నం: జివిఎంసి మూడో వార్డు నేరెళ్ళవలసలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానికులు సోమవారం జెడ్‌సి బమ్మి అయ్యప్పనాయుడుకు వినతిపత్రం అందజేశారు.. గృహ సముదాయం ముందు భాగంలో ఉన్న 4, 2, 10, 12 బ్లాక్‌లు, వెనుక భాగంలో ఉన్న 3,9,14,16,17,18 ,20 బ్లాక్‌ల్లో ఉన్న కుటుంబాలు నిత్యం తాగునీటికి నిత్యం ఇబ్బంది పడుతున్నాయన్నారు. ఆయా బ్లాక్‌పై నీటి ట్యాంక్‌లు అమర్చాలని కోరారు. 22వ బ్లాక్‌లో తాగునీటి కుళాయిలు వెయ్యాలని కోరారు.మురుగుకాలువల్లో పూడికలు తీయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, స్థానికులు అన్నాబత్తుల నరసింగరావు, బోని శ్రీనివాసరావు, షేక్ ముంతాజ్, పి విజయ కుమార్, జి.కృష్ణ ఉన్నారు.

మూడో వార్డు సమస్యల పరిష్కారానికి వినతి

మూడో వార్డు రెల్లి వీధి, స్కావెంజర్స్ కాలనీ, కృష్ణా కాలనీ, కొంకివీధి, అప్పికొండ వీధిలో రోడ్లు, కాల్వలు, సామాజిక మరుగుదొడ్లు, బోయి వీధిలో సామాజిక భవనంపై అదనపు భవనం నిర్మాణం, తదితర సమస్యలను పరిష్కరించాలని పార్టీ నాయకులతో కలిసి జెడ్‌సికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతిపత్రం అందజేశారు. బోయి వీధికి చెందిన కె ఎల్లాజీకి ఒకే ఆధార్‌పై 30కి పైగా విద్యుత్ మీటర్లు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించాలని కోరారు.

డివైడర్ ఎత్తు తగ్గించాలి

స్థానిక వై జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డులో ఏడాది క్రితం ఎత్తు పెంచి పునర్నిర్మించిన డివైడర్‌తో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతోందని, తక్షణమే డివైడర్ ఎత్తు తగ్గించి సమస్యను పరిష్కరించాలని టిడిపి ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, కోసూరు రాంబాబు, నరవ రామారావు, కొప్పుల కృష్ణ కోరారు. ఈ మేరకు జెడ్‌సికి వినతిపత్రం అందజేశారు.

పిజిఆర్ఎస్‌లో 8 అర్జీలు

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వివిధ సమస్యలపై జెడ్‌సి బమ్మి అయ్యప్పనాయుడుకు 8అర్జీలు అందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఆరు, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి చెరో అర్జీ అందాయి. వాటిని తదుపరి చర్యల నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు జెడ్‌సి తెలిపారు.

కళాకారులకు సత్కారం

ప్రజా కళాకారులను సత్కరిస్తున్న గంగారావు, తదితరులు

ప్రజాశక్తి- ఉక్కునగరం : ఉద్యోగ విరమణ పొందిన కళాకారులు కె.సింహాచలం, కె.సత్యనారాయణ, వైటి.దాస్‌లను ప్రజానాట్యమండలి, స్టీల్‌డివిజన్ ఆధ్వర్యంలో ఆర్.కృష్ణార్జున అధ్యక్షతన సోమవారం ఘనంగా సత్కరించారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 78వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ,ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరింత బలోపేతంగా పోరాడాల్సిన అవసరం నేటి యువతరంపై ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో యువతరానికి ఉద్యోగ అవకాశాలు రావాలంటే కచ్చితంగా స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు కట్టిన పన్నులతో ఏర్పాటైన స్టీల్‌ప్లాంట్ ముమ్మాటికీ ప్రజల ఆస్తేనని, ఇది ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగితేనే రిజర్వేషన్లు అమలై, అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు

కూటమి పాలనలో సంక్షేమం

కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం: పేదల సంక్షేమానికి శ్రీకారం చుట్టిన తొలి రాజకీయ పార్టీ తెలుగుదేశం అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని పాలవలస గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్‌టిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను స్ఫూర్తిగా తీసుకుని నాటి నుంచి నేటివరకు టిడిపి పాలన సాగిస్తూ, పేదల పక్షాన నిలుస్తోందన్నారు. వైసిపి ఓడిపోతే సంక్షేమం ఆగిపోతుందని తప్పుడు ప్రచారం చేసిన విపక్షానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సరైన సమాధానం చెప్పిందన్నారు. కూటమి నేతలు తాట్రాజు అప్పారావు, బీఆర్‌బీ నాయుడు, పాలవలస శ్రీనివాస్,మద్ది శేఖర్, కర్రి శ్రీనివాస్, పాండ్రంగి అప్పలరాజు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సమిష్టి కృషి

● ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎండి పథ్వీతేజ్

ప్రజాశక్తి -సీతమ్మధార : ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి సూచించారు. సోమవారం నగరంలోని సంస్థ సర్కిల్ కార్యాలయంలో సోలార్ ఏజెన్సీలు, బ్యాంకులు, విద్యుత్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. సోలార్‌ప్లాంట్ల ఏర్పాటులో ముందున్న వెండర్లు, అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వార్డులు, గ్రామ పంచాయతీల్లో సోలార్‌ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యేక అవగాహన నిర్వహించి, సోలార్‌వెండర్లు, అధికారులు సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజలకు అవగాహన ద్వారా రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అద్భుతమైన స్పందన లభిస్తున్నప్పటికీ, నగరంలో 200 అంతకంటే ఎక్కువ యూనిట్లు విద్యుత్ వినియోగిస్తున్న లక్ష 83 వేలకుపైగా వినియోగదారుల్లో కేవలం 2200 మాత్రమే ఏర్పాటు చేసారని, దీనిలో మరింత పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. సిరిపురం, సీతమ్మధార, ఎంవిపి కాలనీ, మద్దిపాలెం, కంచరపాలెం, ఎన్ఎస్‌టిఎల్, మధురవాడ, ఎండాడ, గోపాలపట్నం, గాజువాక వంటి ప్రాంతాల్లో సామర్థ్యానికి తగిన విధంగా రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుకు అధికారులు చొరవ చూపలేదన్నారు. అపార్ట్‌మెంట్ల కామన్ సర్వీసులకు రూఫ్ టాప్ కచ్చితంగా ఏర్పాటు చేయించడంతో పాటు, వర్చువల్ నెట్ మీటరింగ్ పద్ధతిలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.అతి తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణాలను తీసుకొని సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేసుకొనేలా వినియోగదారులకు బ్యాంక్ అధికారుల ద్వారా పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు.

బ్యాంకు రుణాలతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేసే వినియోగదారుల నుంచి రుణవాయిదాలను ఇఎంఐ పద్ధతిలో బ్యాంకుల తరుపున వసూలు చేసేందుకు ఇపిడిసిఎల్ సిద్ధంగా ఉందని బ్యాంకులకు సిఎండి భరోసా ఇచ్చారు. కిలోవాట్ సామర్థ్యంగల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.30వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్ఠంగా రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని, బిసి లకు అదనంగా రూ.20 వేల రాయితీ ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి ఏడుశాతం వడ్డీతో 90 శాతం రుణం పొందవచ్చన్నారు సోలార్‌ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి జరిగి, వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చున్నారు.అపార్ట్‌మెంట్లపై సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశం లేని వారికి వర్చువల్ నెట్ మీటరింగ్ పద్ధతిన వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ టివి సూర్యప్రకాష్, సిజిఎం బిసులేఖరాణి, ఎస్ఇ జి శ్యాంబాబు, ఎస్‌బిఐ లీడ్ మేనేజర్ శ్రీనివాస్, ఎపిజివిబి రీజినల్ మేనేజర్ చిరంజీవి పాల్గొన్నారు.

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వాసితులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన నేపథ్యంలో విద్యార్థులు, పలు వర్గాల ప్రజలు తమ సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో కలెక్టరేట్ ప్రాంతమంతా నినాదాలతో మారుమోగింది.

సుజల స్రవంతి ప్రాజెక్ట్ రైతులకు న్యాయం చేయాలని...

సబ్బవరం మండలం నల్లరేగుపాలెం ద్వారకానగరం ప్రాంతంలో ప్రభుత్వ బంజరు భూములను సాగు చేస్తున్న రైతుల భూములను సుజల స్రవంతి ప్రాజెక్టు కోసం ప్రభుత్వం భూములు తీసుకుంటున్న నేపథ్యంలో బాధత రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సాగుదారులను అంచనా వేయడానికి ప్రతి రైతు భూమిని కొలతలు కొలిచి లెక్కించాలని కోరారు. చెట్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలన్నారు. 70 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న రైతులను ప్రాజెక్టు పేరుతో అన్యాయం చేయడం దారుణమన్నారు. చట్ట ప్రకారంగా నోటిఫికేషన్ ఇచ్చి గ్రామసభ నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి. నరేంద్రకుమార్, రైతులు బొట్ట దేవుడు, గొల్లగాని అప్పారావు, సారిపిల్లి అప్పలరాజు, కొమ్ము మహాలక్ష్మి, కొమ్ము గోవింద తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్ పునరుద్ధరించాలని...

కల్లుగీత ఆర్థిక కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర దేవుడు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 3,000 బెల్టు షాపులు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వృత్తిలో చనిపోయిన వారి కుటుంబానికి రూ.5లక్షలు, శాశ్వత వికలాంగులకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు కొత్త జిల్లాల పేరుతో వెంటనే ఇవ్వాలన్నారు. అన్ సీజన్లో ఇతర వృత్తులు చేసుకునేందుకు 50శాతం సబ్సిడీతో రూ.5లక్షలు చొప్పున రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వృత్తి సంఘాలు నాయకులు గంటా శ్రీరామ్, సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిన నాగేశ్వరరావు, నాయకులు ఎన్.నూకరాజు, మనలు జరాపు, కె.ఈశ్వరరావు, గండిబోయిన జి.రాము, అధిక సంఖ్యలో కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని...

జిల్లాలో మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రిషియన్, కంప్యూటర్ ఆపరేటర్స్ తదితర సిబ్బందిని వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, డిఆర్‌ఓకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ పారిశుధ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు వైఎన్.భద్రం, మున్సిపల్ కార్మికులు టి.సోంబాబు, టీ శ్రీనివాసరావు, వై.సత్యనారాయణ, కె.శేఖర్, ఏ గోవిందరావు, పి శ్రీనివాసరావు, టి.లోకేశ్వరరావు, సూరిబాబు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లు తక్షణమే ప్రారంభించాలని..

ప్రథమ సంవత్సరం డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందోనని ఎదురుచూస్తున్నారన్నారు. ఇంటర్ ఫలితాలు వచ్చి ఇప్పటికే రెండు నెలలు గడుస్తుందని, ఏం చేయాలో తెలియక ఆయోమయ పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమే ఆలస్యమైతే చివరిలో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాము, కృప లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై విచారణ చేయాలని..

వడ్డాది : వడ్డాదిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులపై విచారణ జరిపించాలని జిల్లా ఎస్సీ సెల్ యువజన అధ్యక్షుడు బూస్ కోటి ఆధ్వర్యంలో స్థానిక దళిత కూలీలు సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిఆర్డిఏ పీడీకి స్పందనలో ఫిర్యాదు చేశారు. టిఏ ఆనంద్ కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వారం రోజులు పని దినాలకు మస్టర్ వేయలేదని ఆరోపించారు. మొక్కలు బిల్లుల మంజూరులో అవినీతి జరిగిందని బూసికోటి ఆరోపించారు.

కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన కల్లుగీత కార్మికులు

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న బుచ్చయ్యపేట మండలం వడ్డాది వాసులు

ఊటగెడ్డలో సేకరించిన నీటిని చూపుతున్న గిరిజనులు

మోటారు పాడైపోవడంతో తాగునీటి ఇబ్బందులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీ పరధిలోన గిరిజన గ్రామాల్లో గత నాలుగు రోజుల నుండి తాగునీటికి గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బిటి.దొర ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల క్రితం మోటార్ ప్యానల్ బోర్డు షార్ట్ సర్క్యూట్ అయి పాడైపోవడంతో తాగునీటి పథకానికి నీరు అందడం లేదన్నారు. దీనివల్ల పంచాయితీ పరిధిలో ఉన్న 14 గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. వారంతా ఊటగెడ్డలకు వెళ్లి నీటిని తెచ్చుకోన తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఆర్డబ్ల్యు అధికారులు జోక్యం చేసుకొని వారికి తాగునీటి కష్టాలు తీర్చాలని కోరారు. ప్రభుత్వ అధికారులు త్వరగా స్పందించకపోతే వాలాబు పంచాయితీలో ఉండే గిరిజనులందరిని ఐక్యం చేసి ఎంపీడీఓ ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రశాంత్, గూట్లో కళ్యాణ్, మహిళలు పాల్గొన్నారు.

గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియామకంపై హర్షం

ప్రజాశక్తి-అనకాపల్లి : గోవా గవర్నర్‌గా కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజును నియమించడం పట్ల అనకాపల్లి క్షత్రియ సంక్షేమ సేవా సమితి, సీనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం, అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయా సంస్థల ప్రతినిధులు పెనుమత్స కష్ణంరాజు, పెనుమత్స వెంకటేశ్వరరాజు, పూసపాటి భరత్ బాబు, ఉప్పలపాటి మధు, శివాజీ, సత్యనారాయణ రాజు, సుధాకర్ రాజు, వేజర్ల వర్మ, సతీష్ వర్మ, గణపతిరాజు రామకష్ణంరాజు, జివిఎస్ రాజు, వేదుల బందావన రామారావు, శ్రీను, తుంపాల వెంకటరమణ, నక్క శ్రీనుబాబు, శ్రీదేవి, సురేష్, రాజా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నీతి, నిజాయితీలు, నిగర్వి, నిస్వార్థ, సాధారణ జీవనం, సేవ, దాతృత్వం, సహనం, ఓర్పు, మౌనం, చిరు మందహాసం లను ఆభరణాలుగా చేసుకొని అందరు మనలను పొందుతున్న అశోక్ గజపతిరాజుకి అత్యున్నత గౌరవం దక్కడం ఇది ఉత్తరాంధ్ర వాసులకు దక్కిన మరో గౌరవమని పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజును నియమించిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్త-కె.కోటపాడు : మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిప మండల అధ్యక్షుడు రొంగళి మహేష్, సబ్బవరపు రామునాయుడు, బండారు ప్రసాద్, కన్నూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు తదితరులు

డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో కొనసాగిస్తున్న డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని కోరుతూ అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ సోమవారం డంపింగ్ యార్డు వద్ద ప్లకార్డ్‌తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నగరం నడిబొడ్డున జీవీఎంసీ జోనల్ అధికారులు అనధికారికంగా గత 12 ఏళ్లుగా కొనసాగిస్తున్న డంపింగ్ యార్డ్ తరలించకపోగా అనకాపల్లి నలుమూలలకు చెందిన చికెన్ సెంటర్లకు సంబంధించిన కోళ్ల వ్యర్థాలను ఇక్కడే వేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఎస్.పి, ఎమ్మెల్యే, ఎం.పీ, తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

82వ వార్డులో కూటమి నాయకుల పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జీవీఎంసీ 82వ వార్డు అంజయ్య కాలనీ ప్రాంతంలో కూటమి నాయకులు సోమవారం పర్యటించారు. వార్డు జనసేన పార్టీ కన్వీనర్ ఆళ్ల ఇందు రామచంద్రరావు, వార్డ్ ఇంచార్జ్ తాడి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలారపు త్రినాథ్‌లు ఇంటింట తిరిగి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. నిరూపయోగంగా ఉంటున్న మినీ వాటర్ ట్యాంక్ సమస్యను తెలపగా మంచినీటి విభాగపు డీఈ శేఖర్, ఏఈ నాగేశ్వరరావులెకు సమస్యను వివరించారు. కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అప్పికొండ గణేష్, జనసేన పార్టీ నాయకులు బుద్ధ రాంబాబు, హరి, రమణ, టీడీపీ నాయకులు ఇల్లపు నూకేష్, ధనుంజయ్, రాజు పాల్గొన్నారు.

న్యాయ శాస్త్రంలో రాణించాలంటే

అన్ని సబ్జెక్టులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-సబ్బవరం : విద్యార్థులు న్యాయ శాస్త్రంలో రాణించాలంటే ప్రతి సబ్జెక్టుపైనా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని గోవా ఇంటర్నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.వెంకటరావు అన్నారు. స్థానిక దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో మూడేళ్ల, ఐదు సంవత్సరాల లా కోర్సులో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా ఉండాలని, అప్పుడే ఎదుటివారు చెప్పేది మనం వినగలమని తెలిపారు. విద్యార్థి దశలో మనం చదివే ప్రతి సబ్జెక్టు మీద సంపూర్ణ అవగాహన కలిగి, మంచి న్యాయ నిపుణులతో పరిచయాలు పెంచుకోవాలన్నారు. యూనివర్సిటీలో కల్పిస్తున్న వివిధ సౌకర్యాలను ఉపయోగించుకొని తమ తమ కోర్సుల్లో మంచి నైపుణ్యం సాధించాలని కోరారు. ముందుగా న్యాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాశరావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఒక న్యాయ విద్యార్థికి సమాజం మీద అవగాహనప్పుడే చట్టాలు సరిగా అర్థం చేసుకోగలరని తెలిపారు. సామాజిక ఆర్థిక శాస్త్రాల మీద ఎక్కువ పట్టు కలిగి, సమాజాన్ని ఆ దృష్టితో పరిశోధించినప్పుడే ఒక విజయవంతమైన లాయర్‌గా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వ చంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య ఆర్.వెంకటరావు

బదిలీ అయిన పోలీసులను సత్కరిస్తున్న దృశ్యం

బదిలీ పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చియ్యపేట మండల పోలీసు స్టేషన్ నుండి బదిలీపై వెళ్తున్న పలువురు పోలీసులను సోమవారం సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ అర్జున్, సురేష్, కానిస్టేబుల్ శివ బదిలీ అయ్యారు వీరిలో అర్జున్ రోలుగుంట మండలం పోలీస్ స్టేషన్‌కు, సురేష్ ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్‌కు, కానిస్టేబుల్ శివ చీడికాడ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్ఐ, శ్రీనివాస్‌రావు, అదనపు ఎస్ఐ భాస్కర్ తోటి సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికి శాలువా పూలమాలలతో అభినందనలు తెలిపారు. గడిచిన కాలములో బైక్ దొంగలు, అమ్మవారి గుళ్ళలో హుండీ ల దొంగతనాలు, చిల్లర దొంగలు పట్టుకోవడంలో అర్జున్ సురేష్, శివ చాలా ప్రతిభ కనపరిచారని తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అతిథి విధానంలో పని చేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.రాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో కెమిస్ట్రీ, ఒకేషనల్ కోర్సులో ఈటి సబ్జెక్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కెమిస్ట్రీ పోస్టుకు ఎంఎస్సీ కెమిస్ట్రీలో 50 శాతం ఉత్తీర్ణత, ఈటి కోర్సులో బీటెక్ ఈఈఈలో 50 శాతం ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 15 తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు దరఖాస్తును కళాశాలలో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ 16న ఉదయం 10 గంటలకు అనకాపల్లి రాజా థియేటర్ ఎదురుగా ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) కార్యాలయానికి ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ పరిధి గొరుసువానిపాలెంలో నిర్మాణంలో ఉన్న సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఆలయానికి ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం తరపున విరాళం సోమవారం అందించారు. సంఘం ఉపాధ్యక్షులు కాండ్రవు కృష్ణం నాయుడు తమ వంతు సహాయంగా రూ.5,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూన అప్పలరాజు, గొరుసు అప్పలరాజు, గొరుసు వెంకీ నాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

- తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం తాళ్లపాలెం సంత మలుపు వద్ద నల్లరాయితో నర్సీపట్నం వైపు నుండి అనకాపల్లి వైపు వస్తున్న లారీ సోమవారం తెల్లవారు జామున అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి, బోల్తా పడింది. నల్లరాయిని తరలిస్తున్న లారీ తాళ్లపాలెం సంతవద్దకు వచ్చే సరికి అదుపుతప్పి విద్యుత్ స్తంభానని ఢీకొట్టి పక్కన పొలంలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో గొలుగొండ మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ దేవుళ్ళ నాయుడు, క్లీనర్ వంశీలకు స్వల్ప గాయాలయ్యాయి వీరిని తాళ్ళపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స చేయించారు. లారీ ఢీకొనడంతో తెల్లవారుజామున 4 గంటల నుండి విద్యుత్ నిలిచి పోయింది. సోమవారం సంత కావడంతో విద్యుత్ లేకపోవడంతో చిరు వ్యాపారులకు నష్టం వాటిల్లింది. లారీ సకిరెడ్డి నూకరాజుకు చెందిన చెరుకు తోటలోకి దూసుకెళ్లడంతో పంటకు నష్టం జరిగింది. సంఘటన స్థలానికి కశింకోట పోలీసులు పరిశీలించారు.

బోల్తా పడిన లారీ

కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయండి

విఒఎల ఆందోళన

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విఒఎలు

ప్రజాశక్తి-అనకాపల్లి

వెలుగులో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ (వివోఏ)లకు మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వెలుగు వివోఏలు విజయవాడలో మహాధర్నా సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఆందోళన శిబిరానికి వచ్చి తాము అధికారంలోకి వస్తే మూడేళ్ళ కాల పరిమిత సర్క్యులర్ రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీని ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు ఇటీవల మూడేళ్ల కాలపరిమితి సర్కులర్ రద్దు చేశారని, వివోఏలకు కూడా మంత్రి హామీలు ఇచ్చారని కానీ నేటి వరకు సర్క్యులర్ రద్దు కోసం జీవోను విడుదల చేయాలని కోరారు. కాల పరిమితి సర్క్యులర్ రద్దు , ఉద్యోగ భద్రత, యూనిఫాం, ఐడి కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ విఒఎలపై రాజకీయ వేధింపులు, ఒత్తిళ్ల ఆపాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.సూరిబాబు, నాయకులు రాజేష్, వెంకటలక్ష్మి, రాము, సత్యవతి, వై లక్ష్మి, రమణ, విఒఎలు పాల్గొన్నారు. అనంతరం డిఆర్‌డిఏ పిడి శచీదేవికి వినతి పత్రం అందజేశారు.

విశాఖ కలెక్టరేట్ : విఒఎల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను తక్షణం రద్దు చేయాలంటూ ఏపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యాన సోమవారం విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. తొలుత కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న విఒఎలను తొలగించాలని ఇచ్చిన అన్యాయమైన సర్క్యులర్‌ను కూటమి ప్రభుత్వమూ రద్దు చేయలేదన్నారు. విఒఎల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అపర్ణ, కంచమ్మ, జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మి, పార్వతి, సంతోషి పాల్గొన్నారు.

విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద..

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

వినతిపత్రం ఇస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని ముత్యాలంపాలెం గ్రామ పంచాయతీ సెక్రటరీ రజిని గ్రామ ప్రజల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ, అధికార పదవిని దుర్వినియోగం చేస్తున్నారంటూ సోమవారం ఎంపీడీవోకు ఆంధ్రా మత్స్యకార జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు మాట్లాడుతూ ముత్యాలంపాలెం పంచాయతీ పరిధిలోని సమ్మింగిపాలెం, జాలారిపేట, ముత్యాలమ్మ పాలెం, దిబ్బపాలెం గ్రామాల్లోని ప్రజలు ముఖ్యంగా దళితులు, మత్స్యకారులు, ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకోవడం, పన్నుల చెల్లింపులు, ఇతర అవసరాల కోసం గ్రామ సచివాలయాన్ని సంప్రదిస్తే, సెక్రటరీ రజని వారి పట్ల పచ్చి దురుసుగా ప్రవర్తిస్తూ, పనులు చేయడానికి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. "మీరు టిడిపి నాయకుడు చింతకాయల ముత్యాలును కలిసిన తరువాతే సంతకం చేస్తాను', అని చెబుతున్నారని పేర్కొన్నారు. తనపై అధికారులకు ఫిర్యాదు చేస్తే మీపై కేసులు పెడతానంటూ ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో డ్రైనేజీ, మంచినీటి వంటి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. బాధితులు కలెక్టర్‌ని సంప్రదించినప్పటికీ, పరిస్థితుల్లో మార్పు లేకపోవడంతో ఎంపీడీవో రమేష్ కుమార్‌ని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో "సెక్రటరీ రజని పై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అప్పలరాజు తెలిపారు.

16న గురుకులాల్లో ఖాళీ సీట్లు భర్తీకి కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో మిగిలిన ఖాళీ సీట్లు భర్తీ కోసం ఈ నెల 16వ తేదీన బుధవారం తాళ్లపాలెం, అనకాపల్లిలోని గురుకులంలో కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని అనకాపల్లి, విశాఖపట్నం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల జిల్లా సమన్వయ అధికారి ఎన్ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలురకు ఉదయం 9 గంటలకు, బాలికలకు మధ్యాహ్నం ఒంటి గంటకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దేవరాపల్లి, గొలుగొండ, సబ్బవరం, శ్రీకృష్ణాపురం బాలుర గురుకులాలు, మేఘాద్రిగెడ్డ, సిఒఈ, నక్కపల్లి, కోనాం, నర్సీపట్నం, తాళ్లపాలెం, కొక్కిరపల్లి బాలికల గురుకులాల్లోని ఖాళీల భర్తీ కోసం అభ్యర్థులు హాజరుకావాలని కోరారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. 5వ తరగతికి హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఇంటర్మీడియట్ కోర్సులకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు, 10వ తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు అర్హులని, అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల దరఖాస్తులను ఈనెల 13 నుంచి 17 వరకు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు http://nationalawardstoteacher.educatio.gov.in వెబ్ సైట్‌లో వివరాలను పరిశీలించి అర్హత గల ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించుకోవాలని కోరారు.

ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఈవ్‌టీజింగ్, మహిళలపై గృహ హింస, ఉద్యోగినులపై వేధింపులు, వరకట్నహింస తదితర వాటిపై సెక్యూరిటీ స్థానిక పోలీసులు పాఠశాల విద్యార్థినులకు అవగాహన కలిగించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రకరకాల మోసాలపై అవగాహన కలిగిస్తూ తక్షణ సహాయం కోసం 112, 181, 1930, 1098 ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు 310 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు ప్రజల నుండి 310 అర్జీలు వచ్చాయి. వీటిలో అత్యధికంగా 165 అర్జీలు రెవెన్యూకు సంబంధించినవి ఉన్నాయి. జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, కెఆర్ఆర్‌సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు వై.శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి జి రామారావు, డిఎంహెచ్ఒ హైమావతి, డిపిఒ సందీప్, డిఇఒ జి అప్పారావు నాయుడు, ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్ పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో...

జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల వేదికలో 40 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని ఎస్పీ తుహిన్ సిన్హా స్వీకరించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, మోసాల సంబంధిత ఫిర్యాదులు ప్రధానంగా ఉన్నాయి. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జెఎల్ఎంలకు ప్రమోషన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్-2లకు పాత సర్వీసు రూల్స్ ప్రకారం అసిస్టెంట్ లైన్‌మెన్‌గా ప్రమోషన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డ్ సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. స్థానిక గవరపాలెం ఎలక్ట్రికల్ ఎస్ఈ కార్యాలయంలో ఏడిఎం బి శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్ష పూరిత నూతన సర్వీస్ రూల్స్ తక్షణమే రద్దు చేయాలని, అక్టోబరు 2019 నుండి సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న అన్నిరకాల సెలవులు జూనియర్ లైన్ మేన్ గ్రేడ్-2లకు అమలు చేయాలని కోరారు. కార్యక్రమం నాయకులు వాయబోయిన శేఖర్, కార్మికులు యశ్వంత్, వెంకటేష్, వై. గణేష్, బి శ్రీనివాస్, కె రాజు, దినేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న జూనియర్ లైన్‌మేన్స్

క్వారీ అనుమతులను రద్దు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి- కోటవురట్ల:క్వారీ అనుమతులను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మాకవరపాలెం జి.కోడూరు క్వారీ వద్ద రైతులతో కలిసి సిపిఎం నేతలు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ, మండల పరిధిలో జి.కోడూరు వద్ద దళితులకు ఇచ్చిన డి పట్టా భూములను ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 332లో ఉన్న నల్ల క్వారీ మెటల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమీపములో గల దళిత రైతులు జీడి మామిడి పంటలను సాగు చేసుకుంటూ పశువులను వేపుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. క్వారీకి అనుమతులు ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుమ్ము ధూళి తో పాటు శబ్ద కాలుష్యం, పంటలపై బండరాళ్లు పడి నాశనమవుతున్నాయని తెలిపారు. పట్టా భూముల సమీపంలో క్వారీకి అనుమతి ఇవ్వడం సరికాదని, తక్షణమే అనుమతులను రద్దు చేయాలని ఈ సందర్భంగా క్వారీ వద్ద నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగట్ల రాజు, ఈరెల్లి చిరంజీవి, గణేష్ నగేష్ సత్తిబాబు రైతులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

కోటవురట్ల:మాకవరపాలెం మండలం జికోడూరు వద్ద క్వారీకి అనుమతులు ఇవ్వడంపై సోమవారం మాకవరపాలెం తహసిల్దార్ కార్యాలయం వద్ద బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన ఐక్యవేదిక నాయకులు బుట్ట నాగరాజు మాట్లాడుతూ, జి కోడూరు వద్ద క్వారీకి అనుమతులు ఇవ్వడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, క్వారీ వద్ద భారీ పేలుళ్ల శబ్దంతో పశువులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా కనీసం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వారీ తో పంటలు, భూములు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక నాయకులు సంజీవ్ వాడపల్లి, ఎన్ చిరంజీవి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అత్తుమూరి అప్పారావు, పెంటయ్య లోవరాజు సత్తిబాబు గణేష్ వెంకటాపురం సుభద్ర పాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

వినతిపత్రం ఇస్తున్న మత్స్యకార నాయకులు

మినీ జెట్టీ మంజూరుకు వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:మత్స్యకారుల చేపలు వేట సౌకర్యం కొరకు పాయకరావుపేట నియోజకవర్గంలో అనుకూలమైన ప్రాంతంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లేదా మినీ జెట్టిని మంజూరు చేయాలని మత్స్యకార నాయకులు వాసుపల్లి శివ, సిరిపల్లి అప్పలరాజు కోరారు. అనకాపల్లి కలెక్టరేట్ లో సోమవారం జిల్లా అధికారి విజయకు వినతిపత్రం అందజేశారు. పాయకరావుపేట నియోజకవర్గంలో మత్స్యకారులు అత్యధికంగా చేపల వేట చేసుకుంటూ సముద్రం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, మత్స్యకారుల వేట సమయంలో సరైన వసతి సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వం హయాంలో నక్కపల్లి మండలంలో రాజయ్యపేట పంచాయతీ, బోయపాడు సముద్రతీరం వద్ద మినీ జెట్టి ఏర్పాటు కోసం అధికారులు స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.మినీ జెట్టి నిర్మాణం చేపడతారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని, నేటి వరకు దీనికి సంబంధించిన చర్యలు, పనులు జరగలేదన్నారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దష్టిలో పెట్టుకుని ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లేదా మినీ జెట్టిని ఏర్పాటు చేయాలని కోరారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న చాణిక్య

చాణిక్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో ఎం.కోడూరు కోపరేటివ్ అధ్యక్షులుగా పడాల చాణిక్య సోమవారం బాధ్యతలు చేపట్టారు.సీతవో బంటు రామనాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. డైరెక్టర్లుగా కురప బాలరాజు, పినబోయిన సత్తిబాబు బాధ్యతలు చేపట్టారు. అనంతరం పడాల చాణిక్య విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యలు ఇబ్బందులు రాకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ, జనసేన మండల అధ్యక్ష కార్యదర్శులు గర్రెడ్డి శివాజీ, దాసరి అచ్చితరావు, అప్పన వెంకటరమణ, భాస్కరరావు, వరాహమూర్తి, విశ్వనాథ్, రామారావు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించాలి

-హోం మంత్రి అనిత

ప్రజాశక్తి- నక్కపల్లి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లి మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఐటీడీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు అనే ఒక కార్యక్రమం లో భాగంగా గ్రామాల్లో పర్యటించి ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, చేపట్టనున్న పనుల గురించి ఇంటింటా తిరిగి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్, పాయకరావుపేట నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు మలిపెద్ది సతీష్, నక్కపల్లి మండల ఐటీడీపీ అధ్యక్షులు గంట్యాడ రమేష్, పాయకరావుపేట మండల ఐటీడీపి అధ్యక్షులు దువ్వ శ్రీను, కోటవురట్ల మండల ఐటీడీపి అధ్యక్షులు పంచాద నాని బాబు, ఐటీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఇఆర్ఓ

బూత్‌లెవెల్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈఆర్ఓ గీతాంజలి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఓటర్ జాబితాలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు పక్కాగా చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అధికారులకు ఆన్లైన్ టెస్ట్ నిర్వహించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్జునరావును అభినందిస్తున్న నేతలు

అర్జునరావు ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-రావికమతం:జాతీయ సఫాయి మజూదురు కాంగ్రెస్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మామిడి అర్జునరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారతీయ సఫాయి మజుదూరు కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర కమిటీల కార్యవర్గం సమావేశం మహారాష్ట్రలోని సోలాపూర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా రావికమతం మండలం కొమిర గ్రామానికి చెందిన మామిడి అర్జున్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్‌రావు మాట్లాడుతూ, తనపై ఉన్న నమ్మకంతో తమకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చేందుకు కృషి చేస్తానని అర్జునరావు తెలిపారు.

నేడు మాడుగుల మండల సమావేశం

ప్రజాశక్తి- మాడుగుల:మాడుగుల మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 15వ తేదీన ఎంపీపీ రాజారామ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎండిఓ కే.అప్పారావు సోమవారం తెలిపారు. మండలంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తగు సమాచారంతో విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

హాస్టళ్లలో సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: సొంత భవనాల్లో హాస్టళ్లను నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మంది విద్యార్థులతో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గౌతమ్, డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ మాట్లాడుతూ, హాస్టల్స్‌కు సొంత భవనలు కల్పించాలని, దూర ప్రాంతాల నుంచి చాలా మంది విద్యార్థులు హాస్టల్స్ కి వచ్చి చదువుకుంటున్నారన్నారు. వాళ్లకి సరైన సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ విడిచిపెట్టిన తర్వాత ఆర్టీసీ కాంప్లెక్స్, శివపురం రూట్‌లలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డిమాండ్స్ తో ఆర్డీవో వివి రమణకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గౌతమ్, డివిజన్ ప్రెసిడెంట్ విజయ్, డివిజన్ నాయకులు వికాస్, నందీప్, గురాజీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న నాయకులు

దళితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-పాయకరావుపేట:అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం దొంకాడ గ్రామ దళితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం, హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వడలి శివ ప్రకాష్ డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి సోమవారం పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ వద్ద స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... దొంకాడ గ్రామంలో జరిగిన వివాహంలో వరుడు సెల్‌ఫోన్ పోయిందని, టెంట్ హౌస్ పనుల నిమిత్తం కూలికి వచ్చిన కొందరు దళిత యువకులను అక్కడివారు తీవ్రంగా కొట్టి గాయపరిచారని చెప్పారు. దాడి చేశారని పేర్కొంటూ ఎనిమిది మంది దళితులు నక్కపల్లి పోలీస్ స్టేషన్లో 14 మందిపై ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు, దొంకాడ గ్రామానికి చెందిన కూరపాటి అప్పారావు, వీధి బాబ్జీ, వీధి కృష్ణ , స్వర్ణ రాజు, జ్యోతి, జయా సాగర్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమితి నేతలు

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-రావికమతం: చోడవరం నుండి రోలుగుంట వరకు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గోతుల మయం కావడంపై స్పందించిన చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు గోతులను పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. మేడివాడ, గొన్నెకం గ్రామాల సమీపంలో రోడ్డు మరమ్మతులను చేపడుతున్న పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చోడవరం నుంచి నర్సీపట్నం వెళ్ళే మార్గమధ్యలో అనేకచోట్ల రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో వాహన చోదకులు, పాదచారులు ఇబ్బంది పడిన విషయం వాస్తవమే అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజు

పరిశీలిస్తున్న అధికారులు

వసతిగృహాన్ని తనిఖీ చేసిన అధికారులు

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో బీసీ, ఎస్సీ వసతి గృహాన్ని సోమవారం బీసీ వెల్ఫేర్ డిడి శ్రీదేవి, ఎంపీడీవో డి.సీతారామరాజు, ఎంఈఓ కే.నరేష్ తనిఖీ చేసారు. రూమ్స్, వంటగది, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. వసతి గృహం పరిసర ప్రాంతాలు అధ్వానంగా ఉండడంతో వార్డెన్ ను ప్రశ్నించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులచే పరిశుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.

విధుల్లో చేరిన సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి -కోటవురట్ల:ఇటీవల సచివాలయ వ్యవస్థలో బదిలీల ప్రక్రియ కొనసాగడంతో పలువురు చేరారని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు, మండల వ్యాప్తంగా వివిధ సచివాలయాల్లో సోమవారం నాటికి 39 మంది రిలీవ్ కాగా వివిధ సచివాలయాలలో 33 మంది విధులకు కొత్తవారు జాయిన్ అయినట్లు తెలిపారు. జాయిన్ అయిన వారిలో డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ ఉద్యోగులు , మహిళా పోలీసులు ఉన్నట్లు తెలిపారు. సమయ పాలన పాటించి విధులకు సకాలంలో హాజరు కావాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కోరారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి- మాడుగుల:మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు సోమవారం పత్రికలకు విడుదల చేశారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వ్యవహరిస్తారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాడుగుల మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, వైస్ చైర్మన్‌గా చీడికాడ మండలానికి చెందిన బాలబోయిన రామ గోవిందను నియమించారు. మిగిలిన 17 మందినీ మెంబర్లు నియమిస్తూ ఆదేశాలు జారిచేశారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి: సిపిఎం

జివిఎంసి 28వ వార్డులో నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి -ములగాడ: అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను బిగింపును వ్యతిరేకంచాలని సిపిఎం జోన్ నాయకులు బి మమత పిలుపునిచ్చారు. సోమవారం జివిఎంసి 58వ వార్డు గుల్లలపాలెంలో ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్ర నిర్వహించింది. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు పాతికేళ్లకు అదానీ కంపెనీతో వైసిపి కుదుర్చుకున్న ఒప్పందంతో ప్రజలపై రూ.1.10లక్షల కోట్లు భారం పడుతుందని విపక్షంలో ఉన్నపుడు గగ్గోలు పెట్టిన కూటమి నేతలు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడాన్ని ప్రతిఒక్కరూ నిలదీయాలన్నారు. ఇపుడు ట్రూఅప్, ఇతరత్రా ఛార్జీల పేరుతో తొలిఏడాదిలోనే 15,485 కోట్లు విద్యుత్‌ఛార్జీల అదనపు భారం ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిందని మండిపడ్డారు. పాదయాత్రలో సేకరించిన సమస్యలతో చేపట్టే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు..సిపిఎం జోన్ నాయకులు ఆర్ విమల, కె.పెంటారావు, ఇకె.నూకరాజు శ్రీధర్, నిర్మల వరలక్ష్మి, ఆదినారాయణ, లక్ష్మీ, సీత, కుమారి, బి రాజు పాల్గొన్నారు.

మధురవాడ : విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిద్దామని పిలుపునిస్తూ సోమవారం జివిఎంసి ఏడోవార్డు కళానగర్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మరుపల్లి పైడిరాజు ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. విపక్షంలో ఉన్నపుడు వ్యతిరేకించి, అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా ఏర్పాటు చర్యలు చేపడుతున్న కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ప్రజలంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఏరియా పార్టీ కార్యదర్శి వి సత్యనారాయణ, ఎంఎస్ పాత్రుడు, ఎన్ త్రినాధ్, పి రమణ, డి కైలాష్ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : ప్రస్తుతం పని చేస్తున్న విద్యుత్ మీటర్లను తొలగించి, ప్రజలపై అధిక భారాలను మోపే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని పలువురు మహిళలు పేర్కొన్నారు. సోమవారం 28వ వార్డులో సిఐటియు నాయకులు కె.నర్సింగరావు ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని వివరించారు. స్మార్ట్ మీటర్లు వద్దని స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కర్రి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురంలో పాదయాత్ర చేపడుతున్న నేతలు, మహిళలు

ప్రజలపై భారాలు వేయొద్దు

రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి:స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై భారాలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లపై పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన సోమవారం అనకాపల్లి గవరపాలెంలో రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం నాయకులు కాళ్ళ తేలయ్యబాబు అధ్యక్షతన జరిగింది. ఇందులో పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ మీటర్లు బిగించిడానికి వస్తే ఆ వీధిలో ఉన్న ప్రజలు అందరూ కలిసికట్టుగా వ్యతిరేకించాలన్నారు. అదానీ కంపెనీ వ్యక్తులు వచ్చి దౌర్జన్యంగా మీటర్లు బిగిస్తున్నారని, ఐక్యంగా ఎదుర్కొంటే వారు తిరిగి వెళ్ళిపోతున్నారని తెలిపారు. రాజకీయ లక్ష్యంతో, విద్యుత్ ప్రయివేటీకరణ చేస్తున్నారన్నారు. స్మార్ట్ విద్యుత్ మీటర్ల వలన ప్రజలపై విపరీతంగా భారాలు పెరిగిపోతాయన, ప్రతి మీటరుకు రూ.17 వేలు, అంతకుమించి అదనంగా వసూలు చేస్తారని తెలిపారు. అనకాపల్లి మండలంలో కొన్ని గ్రామాల్లో మీటర్లు బిగించవద్దని ప్రచారం చేస్తామని, దాని వలన చాలామంది మీటర్లు బిగించుకోలేదని పేర్కొన్నారు. గతంలో వాడిన కరెంట్ బిల్లులో సూమారు 3 కోలమ్స్ ఉండేవని, ప్రస్తుతం బిల్లులో 22 ఉన్నాయని , అదనంగా ఉన్నవన్నీ అదనపు భారాలేనని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానికులు పెంటకోట శ్రీనివాసరావు, రామకృష్ణ, సుబ్బారావు, పి సూర్య అప్పారావు, సతీష్, శివరాం, సత్యనారాయణ, భీమరశెట్టి నాయుడు, ఎ.మల్లికార్జున, మద్దిల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు, నాయకులు

మాడుగులలో భారీ చోరీ

-40 తులాలు బంగారం, కేజీన్నర వెండి,
2 లక్షలకు పైగా నగదు అపహరణ
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- మాడుగుల:మాడుగులలో ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియన దుండగులు తలుపులకు వేసిన తాళాలను తొలగించి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిపెట్టిన అరకోటికి పైబడిన బంగారు ఆభరణలు, వెండి, నగదుని లూటి చేశారు. దీనికి సంబంధించి బాధితులు అందించిన కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మాడుగుల రాజవీధిలో నివాసం ఉంటున్న రిటైర్డు ఉద్యోగిని కోడూరు లక్ష్మి, ఆమె కూతురు మామిడి రమణమ్మలు నివాసం ఉంటున్నారు.కోడూరు లక్ష్మి కూతురు రమణమ్మకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మొదటి ఇద్దరి కుమార్తెలకు పెళ్లిచేశారు. మూడో అమ్మాయి పెళ్లి కోసం బంగారు వస్తువులు 40 తులాలు, కెజి నర వెండి క్రమక్రమంగా దాచుకున్నారు.ఈ వస్తువులతో పాటు 2లక్షలు పైగా నగధుని రాజవీధిలో నివాసం ఉంటున్న తన ఇంట్లో బీరువాలో దాచిపెట్టారు. మాడుగులలో నివాసం ఉంటున్న తల్లీ కూతుళ్ల కోడూరు లక్ష్మీ, మామిడి రవణమ్మలు బీరు వాతో పాటు ఇంటికి తలాలు వేసి విశాఖ వెళ్లారు. తులుపుకి వేసిన తాలాలు ఐరన్ రాడ్తో మెట్టగించి లోపలకు ప్రవేశించి బీరువాల్లో ఉన్న నగదుని దొంగలు దోచుకుపోయారు. అల్లుడు ఇంటికి వెళ్లిన లక్ష్మి, రమణమ్ములకు సోమవారం ఉదయం తలుపులు తాళాలు తీసిన విషయాన్ని ఇంటిపక్కన ఉన్న బందువులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.దీంతో హుటాహుటిన మల్కాపురం నుంచి మాడుగుల వచ్చిన వారు లూటి అయినా విషయాన్ని గమనించి పోలీసులకు లక్ష్మి పిర్యాదు

విచారణ చేపడుతున్న పోలీసులు

చేసింది. దీంతో అనకాపల్లి డిఎస్పి శ్రావణి, కే కోటపాడు సిఐ పైడినాయుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది వేలిముద్రలు సేకరించారు. బీరువాలో 40 తులాలు బంగారం, కేజిన్నర వెండి, 2లక్షల రూపాయలకు పైబడిన నగదుని లక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిసిన ఎస్సై. జి నారాయణరావు తెలిపారు.

ఇదిలా ఉండగా బస్టాండ్ కి కూతవేటు దూరంలో ఉన్న రాజు వీధిలో చోరీ జరగడం గమనార్హం.నాలుగు వైపులా కెమేరాలతో పాటు ప్రైవేట్ షాపులు ఇళ్లలో సీసి కెమేరాలు ఉన్నప్పటికీ దోపిడి జరిగిన తీరుపై ప్రజలు తీవ్ర ఆందోన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజలపక్షం
కావలెను
ప్రతిష్టాత్మక దినపత్రిక ప్రజాశక్తికి ఈ కింది కేంద్రాల్లో విలేకర్లు కావాలి.
అభ్యర్థులకు తెలుగులో రాయగల రచనా సామర్థ్యం, రాయాలనే ఆసక్తి, సామాజిక స్పృహ ఉండాలి

విశాఖపట్నం జిల్లా
- సింహాచలం
- కూర్మన్నపాలెం
- సింధియా
- సిరిపురం
- మద్దిలపాలెం
- కంచరపాలెం

అనకాపల్లి జిల్లా
- మాకవరపాలెం
- యలమంచిలి రూరల్
- ఎస్.రాయవరం

ఉద్యోగ అవకాశాలు
అనకాపల్లి జిల్లా కేంద్రం విలేకరి
ఎడివిటి గాజువాక జోన్ ఇన్‌ఛార్జి
జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత

ఇంటర్వ్యూ : తేది : 18-07-2025 శుక్రవారం ఉదయం 10 గ॥ల నుండి
అడ్రస్ : ప్రజాశక్తి కార్యాలయం,
ప్లాట్ నెం.3 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46
సెల్ : 9491570765, 9490099125